# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 25-06-2016**

మల్లన్న సాగర్ రిజర్వాయర్ భూ సమీకరణ విషయంలో రైతుల ప్రయోజనాలు, వారి అభిప్రాయానికి అనుగుణంగానే ప్రభుత్వం పరిహారం అందిస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం అవసరమైన భూమిని సేకరించడానికి ప్రస్తుతం రెండు విధానాలు అమలులో ఉన్నాయన్నారు. 2013 లో తెచ్చిన భూ సేకరణ చట్టం ఒకటి కాగా, తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 123 మరొకటని సిఎం చెప్పారు. రైతులు ఏ పద్ధతి ప్రకారం పరిహారం కావాలంటే దాని ప్రకారం పరిహారం అందిస్తామన్నారు. జీవో నెం.123 ప్రకారం కావాలన్న వారికి అదే విధానం ద్వారా, 2013 చట్టం ద్వారా పరిహారం కావాలనుకునే వారికి అదే నిబంధనల ప్రకారం పరిహారం ఇస్తామని స్పష్టం చేశారు.

**సిపిఆర్ఓ టు సిఎం**